


Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక




శుక్రవారం 09-01-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 215 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్


## దమ్మంటే ఖమ్మంలో ఎక్కడ పోటీ చేస్తావో చేయి.. కేటీఆర్ కు మంత్రి పొంగులేటి చాలెంజ్


2 లో

## బయటపడ్డ భారీ భూ కుంభకోణం.. రూ. 2 వేల కోట్ల విలువైన 43 ఎకరాలు కబ్జా


2 లో

## పూరీ - తిరుపతి రైలులో అగ్నిప్రమాదం.. ఆందోళనలో ప్రయాణికులు


2 లో


## మైనర్‌పై జర్నలిస్ట్, సబ్ ఇన్‌స్పెక్టర్ దారుణం..

SUVలో రెండుగంటల పాటు లైంగికదాడి


2 లో

## 2027 జనాభా లెక్కలు..

ఇళ్ల జాబితా సేకరణకు షెడ్యూల్ విడుదల



2 లో

## నకిలీ ఉద్యోగాల కుంభకోణం: ఆరు రాష్ట్రాల్లో ఈడీ ముమ్మర దాడులు..15 చోట్ల సోదాలు



2 లో

## జీఎస్టీ మ్యాజిక్: కన్స్యూమర్ కంపెనీలకు ఇక లాభాలే లాభాలు!



2 లో

## కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఫైర్.. "దోపిడీ దొంగ కేసీఆరు


2 లో

కృష్ణా జలాల పంపకాల విషయంలో కేసీఆర్ తెలంగాణకు అన్యాయం చేశారని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంలో కాంగ్రెస్ నేతలు కేసీఆర్ ను అప్పుడే ఎందుకు అడ్డుకోలేదని ప్రశ్నించారు. నాడు బీజేపీనే ఉద్యమాలు చేసి కేసీఆర్ మెడలు వంచిందని తెలిపారు. కరీంనగర్ లోని రేకుర్తి శుభం గార్డెన్స్ లో మీడియాతో మాట్లాడిన బండి సంజయ్ టీ కాంగ్రెస్ నేతలపై విమర్శనాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ కూడా విభజన చట్టంలో తెలంగాణకు అన్యాయం చేసిందని విమర్శించారు.

బీఆర్ఎస్ చేసిన పాపాలు.. తెలంగాణ ప్రజలకు శాపాలు: నీళ్ల పేరుతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పొలిటికల్ డ్రామాలాడుతున్నాయని దుయ్యబట్టారు. 6 గ్యారంటీలపై చర్చ జరగకుండా కాంగ్రెస్, అవినీతిపై విచారణ లేకుండా బీఆర్ఎస్ కలిసి నాటకాలు ఆడుతున్నాయని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసిన పాపాలు.. తెలంగాణ ప్రజలకు శాపాలుగా మారాయన్నారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలాడారని మండిపడ్డారు. పాలమూరు రంగారెడ్డి విషయంలో బీఆర్ఎస్ తీరుపై ఉద్యమం చేసింది బీజేపీనే అని, ఆనాడు కాంగ్రెస్ ఎన్నడైనా ఉద్యమాలు చేసిందా? అని ప్రశ్నించారు. తెలంగాణకు అన్యాయం జరగొద్దని అనేక మీటింగ్ లు పెట్టింది కేంద్రమేనని చెప్పుకొచ్చారు. తెలంగాణకు నీళ్ల విషయంలో అన్యాయం చేసిన మొట్టమొదటి దోషి కాంగ్రెస్ పార్టీనే అన్నారు.

## చంద్రబాబు చరిత్రహీనుడిగా మిగిలిపోతారు

## వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు


2 లో

రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతిపై సీఎం చంద్రబాబు నాయుడు తప్పుడు ప్రచారం చేస్తున్నారని వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆరోపించారు. గురువారం తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో పలు అంశాలపై జగన్ కీలకవ్యాఖ్యలు చేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నారని, ఆయన చరిత్రహీనుడిగా మిగిలిపోతారన్నారు. రాయలసీమకు తాము తలపెట్టిన ఎత్తిపోతల పథకం.. సంజీవని లాంటిదన్నారు. కరువు కోరల్లో చిక్కుకున్న ప్రాంతానికి నీళ్లు ఇవ్వాలనుకున్న తమపై.. విమర్శలు చేస్తుండటం బాధాకరమని జగన్ వాపోయారు. తనపై ఉన్న గౌరవంతో రాయలసీమ ఎత్తిపోతలను ఆపారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చెబుతుంటే.. తామెప్పుడూ అలాంటి హామీలివ్వలేదని చంద్రబాబు చెప్తుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు.

రేవంత్ తో చంద్రబాబు సీక్రెట్ ఒప్పందం

రాయలసీమ ప్రజలకు చంద్రబాబు విలన్ లా మారారన్నారు. సొంత రాష్ట్రాన్ని స్వార్థ ప్రయోజనాల కోసం తాకట్టుపెట్టారని, ఇందుకు రేవంత్ ఇచ్చిన స్టేట్మెంటే సాక్ష్యమని పేర్కొన్నారు

## భారత్‌కు భారీ షాక్.. 500 శాతం టారిఫ్‌లు విధించే యోచనలో ట్రంప్?



రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. రష్యాపై ఒత్తిడి పెంచేందుకు ఉద్దేశించిన ద్వైపాక్షిక ఆంక్షల బిల్లుకు ట్రంప్ ఆమోదం తెలిపారు. ఈ క్రమంలో రష్యా నుంచి ఆయిల్ (ముడి చమురు) కొనుగోలు చేస్తున్న భారత్, చైనా, బ్రెజిల్ దేశాలపై ఆగ్రహంతో ఉన్న అమెరికా.. ఆయా దేశాల ఉత్పత్తులపై ఏకంగా 500 శాతం టారిఫ్‌లు విధించేందుకు సుముఖత వ్యక్తం చేసింది.

అంతర్జాతీయ ఆంక్షలను ధిక్కరించి రష్యాకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలుస్తున్నాయన్న కారణంతో ఈ దేశాలపై కఠిన చర్యలకు అమెరికా సిద్ధమవుతోంది. ఈ విషయాన్ని రిపబ్లికన్ సెనెటర్ లిండ్సే గ్రాహం వెల్లడించారు. రష్యా చమురును కొంటున్న దేశాలపై ఆంక్షలు విధిస్తూ రూపొందించిన ఈ బిల్లుపై వచ్చే వారం ఓటింగ్ జరగనుందని ఆయన ప్రకటించారు. ఒకవేళ ఈ బిల్లు ఆమోదం పొందితే, భారత ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. ఇప్పటికే అమెరికా పెంచిన సుంకాల వల్ల భారత వస్తువులపై అక్కడ డిమాండ్ తగ్గింది. దీంతో భారత్ నుంచి అమెరికాకు ఎగుమతులు భారీగా తగ్గిపోతున్నాయి. ఈ కారణంగా ఇండియన్ కరెన్సీ విలువ కూడా భారీగా పడిపోయే అవకాశం కనిపిస్తుంది.

## హైకమాండ్ వద్దకు 'పాలకుర్తి' పంచాయితీ

### మీనాక్షి నటరాజన్‌తో అసమ్మతి నేతల భేటీ


2 లో

మున్సిపల్ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ.. అధికార కాంగ్రెస్ పార్టీ లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. గత కొంతకాలంగా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న అంతర్గత విభేదాలు తాజాగా రచ్చకెక్కాయి. స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల నేపథ్యంలో పాలకుర్తి నేతల పంచాయతీ కాంగ్రెస్ జాతీయ నాయకురాలు మీనాక్ష నటరాజన్ వద్దకు చేరింది. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ అసంతృప్తి నేతలు ఆమెతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

# కార్యకర్తలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు

- ☞ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం లక్ష్యం: సీఎం రేవంత్ రెడ్డి
- ☞ అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాలతో పార్టీ బలం స్పష్టం
- ☞ రాబోయే 8 ఏళ్ల పాలనకు స్థానిక సంస్థలే పునాది
- ☞ ప్రజా సమస్యలపై బీఆర్ఎస్, బీజేపీ విఫలం: సీఎం విమర్శ
- ☞ ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరుస్తున్న మోడీ ప్రభుత్వం
- ☞ ఓటు హక్కుపై దాడి చేస్తే కాంగ్రెస్ పోరాటం తప్పదు
- ☞ జనవరి 20 నుంచి గ్రామసభల తీర్మానాలు: రాష్ట్రవ్యాప్త కార్యాచరణ

మిగతా 2 లో

రాష్ట్రంలో ఇప్పటి వరకు జరిగిన అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తమ సత్తా ఏమిటో చూపారని ఇక రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోనూ పూర్తి స్థాయి మెజార్టీ సాధించి అన్ని మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని కాంగ్రెస్ శ్రేణులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో నెగ్గి చూపించాం. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను బొంద పెట్టి గుండు సున్నకు తీసుకువెళ్లాం. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించాం. గ్రామపంచాయతీల్లో మనం పూర్తి స్థాయిలో పట్టు సాధించామన్నారు.




## ఏపీలో మూడు కోర్టులకు బాంబు బెదిరింపులు



2 లో

ఏపీలోని మూడు కోర్టులకు బాంబు బెదిరింపులు వచ్చాయి. చిత్తూరు, అనంతపురం, ఏలూరు కోర్టులకు బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపింది. చిత్తూరు కోర్టు ఆవరణలో ఉన్న కారులో బాంబు పెట్టినట్లు ఆగంతకుల నుంచి ఈ-మెయిల్ రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. వెంటనే కోర్టులో ఉన్నవారిని, సిబ్బందిని ఖాళీచేయించి బయటకు పంపారు.

## రాయలసీమ గురించి ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఈడ్చి కొడతారు : కేతిరెడ్డిపై జేసీ ఫైర్


2 లో

ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి మరోసారి ఫైరయ్యారు. రాయలసీమకు పౌరుషం లేదని చేసిన వ్యాఖ్యలకు స్ట్రాంగ్ కౌంటరిచ్చారు. ఎక్కడపడితే అక్కడ ఏదిపడితే అది మాట్లాడి.. షో ఆఫ్ చేస్తున్నారని, ఆయన ఫ్యామిలీతో టూర్ కు వెళ్లినా ఫొటోలు పెడుతున్నారని.. ఇదంతా షో ఆఫ్ అన్నారు. రాయలసీమకు పౌరుషం లేదంటే ప్రజలు చెప్పుతో కొడతారని జేసీ ప్రభాకర్ హెచ్చరించారు

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం


## ఏపీలో మూడు కోర్టులకు బాంబు బెదిరింపులు

ఏపీలోని మూడు కోర్టులకు బాంబు బెదిరింపులు వచ్చాయి. చిత్తూరు, అనంతపురం, ఏలూరు కోర్టులకు బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపింది. చిత్తూరు కోర్టు ఆవరణలో ఉన్న కారులో బాంబు పెట్టినట్లు ఆగంతకుల నుంచి ఈ-మెయిల్ రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. వెంటనే కోర్టులో ఉన్నవారిని, సిబ్బందిని ఖాళీచేయించి బయటకు పంపారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్లతో కోర్టు కాంప్లెక్స్ లో తనిఖీలు చేపట్టారు. అలాగే ఆ మెయిల్ ఎవరు పంపారు? దీనివెనుక ఆగంతకుల ఉద్దేశ్యమేంటన్న దానిపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

మరోవైపు అనంతపురం కోర్టుకు కూడా బాంబు బెదిరింపు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. కోర్టులో ఆత్మాహుతి దాడి జరుగుతుందని అగంతకుడు కాల్ చేశాడు. పోలీసులు, బాంబ్ స్క్వాడ్ అప్రమత్తమయ్యారు. దీంతో కోర్టు కాంప్లెక్స్ లో ఉన్న న్యాయవాదులు, సిబ్బంది, ఇతరులను బయటకు పంపి తనిఖీలు చేపట్టారు. ఆ కాల్ ఎక్కడి నుంచి వచ్చింది, ఎవరు చేశారన్న వివరాలను తెలుసుకునే పనిలో ఉన్నారు. ఏలూరు కోర్టులో కూడా బాంబు పెట్టినట్లు బెదిరింపు రావడంతో తనిఖీలు కొనసాగుతున్నాయి.

## దమ్ముంటే ఖమ్మంలో ఎక్కడ పోటీ చేస్తావో చేయి.. కేటీఆర్ కు మంత్రి పొంగులేటి చాలెంజ్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చాలెంజ్ విసిరారు. కేటీఆర్ కు దమ్ముంటే ఖమ్మం జిల్లాలో వచ్చి పోటీ చేయాలని సవాల్ చేశారు. జిల్లా పర్యటనలో వచ్చి గొప్పలు మాట్లాడటం కాదని దమ్ముంటే తన చాలెంజ్ స్వీకరించాలన్నారు. ఓ న్యూస్ చానల్‌తో మాట్లాడిన పొంగులేటి కేటీఆర్ ఖమ్మం టూర్ పై స్పందించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎవరినో గెలిపించడం కాదు నువ్వే వచ్చి ఎక్కడి నుంచి బరిలోకి దిగుతావో దిగు. ముక్కు నేలకు రాసినా ఉమ్మడి ఖమ్మంలో గెలవడం మీ నాయిన తరమే కాలేదని ఇక నీ వల్ల ఏమవుతుందని విమర్శించారు. కేటీఆర్ ముందు తన ఇంట్లో సమస్యను పరిష్కరించుకోవాలని హితవు పలికారు.

ఆరు నెలలకే ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నాలు చేశారు: రాష్ట్రంలో కాంగ్రెస్ గెలిచిన ఆరు నెలలకే ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రయత్నించారని మంత్రి సంచలన ఆరోపణలు చేశారు. ప్రభుత్వం జోలికి వస్తే కాంగ్రెస్ పార్టీ అంటే ఏమిటో చూపిస్తామన్నారు. కేటీఆర్ మతి భ్రమించి రాహుల్ గాంధీపై, గాంధీ కుటుంబంపై మాట్లాడుతున్నారని, సూర్యుడి పైకి ఉమ్మితే అది తిరిగి తన ముఖం మీదే పడుతుందనే విషయాన్ని కేటీఆర్ మర్చిపోతున్నారన్నారు. అవినీతి, అక్రమాలు, దోపిడీలకు పేటెంట్‌గా ఉన్న కల్వకుంట్ల ఫ్యామిలీ గాంధీ కుటుంబం గురించా మాట్లాడేది అని మండిపడ్డారు. జాతీయ నాయకుడిని విమర్శిస్తే తాను జాతీయ నాయకుడిని అవుతానని తాపత్రయపడటం తప్పులేదు కానీ ఆశకు కూడా హద్దు ఉండాలన్నారు. ఎన్నికల్లో ప్రజలు వరుసగా దెబ్బకొట్టినా బుద్ధి తెచ్చుకోకుండా అవాక్కులు చేవాకులు పేలుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఎన్నికలైతే మీరు రెఫరెండం అని చెప్పారో ఆ ఎన్నికల్లోనే మీకు ప్రజలు గూబగుయ్యిమనిపించారు. జూబ్లీహిల్స్, గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారు. ఇప్పుడు రాబోయే మున్సిపల్ ఎన్నికలను సెమీ ఫైనల్స్ అంటున్నారు. దేనికి సెమి ఫైనల్? ప్రశ్నించారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఫైర్.. "దోపిడీ దొంగ కేసీఆరు

మొదటి పేజీ తరువాయి

ఆనాడు కాంగ్రెస్ నేతలు ఎందుకు నిలదీయలేదు?

ఉమ్మడి ఏపీలో కృష్ణా వాటాలో 811 టీఎంసీలుంటే.. ఏనాడూ తెలంగాణకు 200 టీఎంసీలకు మించి నీటిని వాడుకోకుండా ఇక్కడి ప్రజలను మోసం చేసిన పార్టీ కాంగ్రెస్సేనన్నారు. గోదావరిలో 1486 టీఎంసీల నీటి వాటా ఉంటే.. తెలంగాణలో ఎన్నడూ 500 టీఎంసీలకు మించి వాడుకోలేదన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు విషయంపై సీఎం రేవంత్ అబద్ధాలాడారని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన యాక్ట్ లోనూ తెలంగాణకు అన్యాయం చేసింది కాంగ్రెస్సే ఆరోపించారు. ఏపీ పునర్విభజన యాక్ట్ సెక్షన్ 89 ప్రకారం.. రాష్ట్ర విభజన నాటికి నిర్మాణంలో, ప్లాన్ లో ఉన్న నీటి ప్రాజెక్టులపై అభ్యంతరం తెలపొద్దని స్పష్టంగా ఉందని, ఆ సెక్షన్ లో ఏపీలోని 4, తెలంగాణలోని 2 ఆన్ గోయింగ్ ప్రాజెక్టులను పొందుపర్చారని బండి సంజయ్ వివరించారు. మరి తెలంగాణలోని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును విభజన చట్టంలో ఎందుకు పొందుపర్చలేదని, ఆనాడు అధికారంలో ఉన్న ఈ సోకాల్డ్ కాంగ్రెస్ నేతలు ఎందుకు నిలదీయలేదు? అని బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు.

బీఆర్ఎస్ ఎందుకు బయటపెట్టలేదు?

PRLI ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ చేసిన తప్పు తెలిసి కూడా బీఆర్ఎస్ ఎందుకు బయట పెట్టలేదని బండి సంజయ్ నిలదీశారు. గత ప్రభుత్వం కృష్ణా జలాలను సద్వినియోగం చేసుకోలేదన్నారు. దీనివల్ల 60 టీఎంసీల నీళ్లు వృథాగా సముద్రంలో కలిసిపోయాయని తెలిపారు. కృష్ణా జలాల్లో వాటా ప్రకారం తెలంగాణకు 571 టీఎంసీ నీళు రావాలి .. 299 టీఎంసీ నీళ్లు ఏపీకి వెళ్ళాలి .. కానీ వాటాలు రివర్స్ అయ్యాయని పేర్కొన్నారు. కృష్ణాజలాల పంపిణీపై ఉమాభారతి సమక్షంలో చంద్రబాబు, కేసీఆర్, హరీష్ రావు ఒప్పందం చేసుకున్నారన్నారు.

కాళేశ్వరం పేరుతో కూలేశ్వరం

తెలంగాణ వచ్చాక పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని 4.3 టీఎంసీల నుండి ఏకంగా 13.7 టీఎంసీలకు పెంచినా నోరు మెదపని సన్నాసి కేసీఆర్ అని తీవ్ర విమర్శలు చేశారు. ప్రజలను డైవర్ట్ చేసేందుకు కాళేశ్వరం పేరుతో కూలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి దోపిడీకి స్కెచ్ వేసిన నాయకుడు కేసీఆర్ అని దుయ్యబట్టారు. రూ.30 వేల కోట్ల వ్యయంతో పూర్తయ్యే ప్రాజెక్టును.. రూ.లక్ష కోట్లకు పెంచి వేల కోట్లు దోచుకున్న దోపిడీ దొంగ కేసీఆర్ అని బండి సంజయ్ విమర్శించారు.

## రాయలసీమ గురించి ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఈడ్చి కొడతారు : కేతిరెడ్డిపై జేసీ ఫైర్

మొదటి పేజీ తరువాయి

రాయలసీమ రాయల్ సీమ అని తొడలు కొట్టుకోవడం, రాత్రయితే కారం ఎక్కువ తినడం, తర్వాత పైల్స్ ఆపరేషన్ చేయించుకోవడం తప్ప.. ఇంతకుమించి చేసిందేమీ లేదని కేతిరెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఊరికే ఉప్పుకారం తినడం, లేని పౌరుషాలు చెప్పుకోవడం అని చేసిన వ్యాఖ్యలపై జేసీ తీవ్రంగా స్పందించారు.

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పై డిబేట్ కు రెడీ

5 సంవత్సరాలుగా ఉప్పు కారం తిని.. 15 నెలలుగా కేతిరెడ్డికి పైల్స్ వచ్చాయని, అందుకే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. డ్రైనేజ్ కాలువను చూసేందుకు వస్తే.. మా ఇంటి వద్దకు ఎందుకు వస్తారన్నప్పుడే నీ జ్ఞానం ఏంటో తెలిసిందన్నారు. నోటికి ఏది వస్తే అది మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. దమ్ముంటే డిబేట్ కు వచ్చి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పై చర్చించాలని, ఎవరేం చేశారో ప్రజలకు కూడా తెలుస్తుందని ఓపెన్ ఛాలెంజ్ చేశారు. ఎవరెవరు ఎన్ని నీళ్లు తెచ్చారో డిబేట్ కు వచ్చి చెప్పాలని డిమాండ్ చేశారు.ష్టమొచ్చినట్లు మాట్లాడితే.. ఈడ్చి కొడతారు

ఆ అంటే, ఊ అంటే చంద్రబాబు నాయుడిపై విమర్శలు చేయడం తగదని సూచించారు. చంద్రబాబు నాయుడి గురించి ఏం తెలుసని మాట్లాడుతారని ప్రశ్నించారు. తాను జగన్ కన్నా పెద్దోడినే అయినా.. ఏనాడు ఇష్టమొచ్చినట్లు మాట్లాడదని, అది ఒక లీడర్ కు ఇచ్చే రెస్పెక్ట్ అన్నారు. అసలు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కేతిరెడ్డి ధర్మవరంలో ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని నిలదీశారు. రాయలసీమ ప్రజల గురించి ఇష్టానుసారం మాట్లాడితే ప్రజలు పొట్టు పొట్టు తంతారన్నారు. ఇలాగే మాట్లాడితే.. వచ్చే ఎన్నికల్లో జగన్ నీకు టికెట్ కూడా ఇవ్వరన్నారు. పుట్లూరు చెరువు గేట్లు పాడైతే కనీసం రిపేర్ కూడా చేయించలేదని, తాను వెళ్లి రిపేర్ చేయించాక నీళ్లొచ్చాయన్నారు.

దమ్ముంటే తాడిపత్రికి రా.. అవసరమైతే మళ్లీ జైలుకెళ్తా

నిన్న రోజా వచ్చి కూడా మళ్లీ అధికారంలోకి వచ్చాక తామేంటో చూపిస్తామని అన్నారని, ఇప్పుడున్న పరిస్థితుల గురించి మాట్లాడాలని సూచించారు. ఊరికే రప్పా రప్పా అంటే.. ఎవరూ చూస్తూ ఊరుకోరన్నారు. చంద్రబాబునాయుడిలో ఒక పవర్ ఉందని, ఆయన మంచితనాన్ని చేతకానితనంగా తీసుకోవద్దన్నారు. మూడేళ్ల తర్వాత కాదు.. దమ్ముంటే కేతిరెడ్డి తాడిపత్రికి వచ్చి మాట్లాడాలని, ఏదైతే అది తేల్చుకుందామన్నారు. అవసరమైతే మళ్లీ జైలుకు వెళ్లేందుకు తాను రెడీగా ఉన్నానన్నారు.

## బయటపడ్డ భారీ భూ కుంభకోణం.. రూ. 2 వేల కోట్ల విలువైన 43 ఎకరాలు కబ్జా

తెలంగాణ రాష్ట్ర రాజధాని నగరం అయిన హైదరాబాద్ శివారులో మరో భారీ భూ కుంభకోణం వెలుగు చూడటం సంచలనం సృష్టించింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మక్తా మహబూబ్‌పేట పరిధిలోని సర్వే నంబర్ 44 లో 43 ఎకరాల భూమి ఉంది. దీని విలువ సుమారు రూ. 2 వేల కోట్లు ఉంటుంది. ఈ భూమిని కాజేసేందుకు ఓ ముఠా పన్నిన కుట్ర తాజాగా బట్టబయలైంది. ఈ భూములను ఆక్రమించుకునేందుకు కేటుగాళ్లు ఏకంగా 58 ఏళ్ల క్రితమే (పాత తేదీలతో) రిజిస్ట్రేషన్ జరిగినట్లు నకిలీ డాక్యుమెంట్లను సృష్టించారు. ప్రభుత్వ ఆస్తులను రక్షించాల్సిన అధికారులే ఈ అక్రమానికి వత్తాసు పలకడం గమనార్హం. నకిలీ పత్రాల సృష్టికి, అక్రమ రిజిస్ట్రేషన్ కు రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం జాయింట్ సబ్ రిజిస్ట్రార్-2 కె.మధుసూదన్ రెడ్డి సహకరించారు.

ఇది గమనించిన రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు జాయింట్ సబ్ రిజిస్ట్రార్-2ని సస్పెండ్ చేశారు. ఈ భారీ భూ స్కాంపై స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేసేందుకు సహకరించిన అధికారి మధుసూదన్ రెడ్డిపై కేవలం శాఖాపరమైన చర్యలతో సరిపెట్టకుండా, అతనిపై తక్షణమే పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపాలని అధికారులను ఆదేశించారు. భూ కబ్జాలకు, నకిలీ రిజిస్ట్రేషన్లకు పాల్పడే అధికారుల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందనే హెచ్చరికగా ఈ చర్యను చూస్తున్నారు.

## చంద్రబాబు చరిత్రహీనుడిగా మిగిలిపోతారు వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

రేవంత్ తో చంద్రబాబు రహస్య ఒప్పందానికి అధికార ముద్రవేశారని సంచలన ఆరోపణలు చేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు వెనుక గొప్ప ఉద్దేశం ఉందని, అలాంటి ప్రాజెక్టును మంత్రులు వద్దంటుండటంపై జగన్ అసహనం వ్యక్తం చేశారు. తన స్వార్థం కోసం చంద్రబాబు నాయుడు ఆనాడు ఎన్టీఆర్ ను, నేడు జన్మనిచ్చిన సీమను వెన్నుపోటు పొడిచేందుకు వెనుకాడలేదని తీవ్ర విమర్శలు చేశారు.

ఇష్టారీతిన నీళ్లు తోడుకుంటోన్న తెలంగాణ

తెలంగాణ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు లేవని, 2021లో ప్రాజెక్టుల పనులు ఆపివేయాలని NGT ఆదేశించిందని జగన్ తెలిపారు. అయినా పనులను కొనసాగిస్తుంటే NGT రూ.900 కోట్ల ఫైన్ వేసిందన్నారు. 2 టీఎంసీల నీళ్లను 800 అడుగుల్లోపే తీసుకునేందుకు తెలంగాణ పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టును చేపట్టిందని, SLBCతో 45 టీఎంసీలు తరలించేలా పనులు చేస్తున్నారని తెలిపారు. 777 అడుగుల నుంచి ఎడమవైపు పవర్ హౌస్ ద్వారా 4 టీఎంసీల నీటిని తెలంగాణ ఖాళీ చేస్తుంటే.. మనం ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. పవర్ హౌస్ ద్వారా తెలంగాణ ఇష్టారీతిన నీళ్లు తీసుకుంటుంటే.. మనం మాత్రం శ్రీశైలం 834 అడుగుల వద్ద నీటిని తోడుకునే పరిస్థితి నెలకొందని జగన్ చెప్పుకొచ్చారు. శ్రీశైలంలో 881 అడుగులు ఉంటేనే పోతిరెడ్డిపాడుకు నీళ్లువస్తాయన్నారు. ఓటుకు నోటు కేసులో ఆడియో, వీడియోలతో కచ్చితమైన ఆధారాలతో చంద్రబాబు అడ్డంగా దొరికారని, అందుకే ఇప్పుడు నోరు మెదపలేని పరిస్థితి నెలకొందన్నారు.

## పూరీ - తిరుపతి రైలులో అగ్నిప్రమాదం.. ఆందోళనలో ప్రయాణికులు

ఇటీవల కాలంలో తరచూ రైళ్లలో అగ్నిప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. 10 రోజుల క్రితం ఎర్నాకుళం ఎక్స్ ప్రెస్ లోని ఏసీ బోగీలో మంటలు చెలరేగడంతో రెండు బోగీలు పూర్తిగా దగ్ధమయ్యాయి. తాజాగా పూరీ - తిరుపతి రైలులో మంటలు చెలరేగాయి. తుని - అన్నవరం మధ్య గురువారం ఉదయం 6 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. బోగీలో విద్యుత్ ప్యానల్ బోర్డు వద్ద దుప్పట్లకు మంటలు అంటుకోవడం ప్రమాదానికి దారితీసింది. అప్రమత్తమైన రైల్వే సిబ్బంది.. మంటలు వ్యాపించకుండా అదుపు చేశారు. ఈ ప్రమాదంతో ప్రయాణికులు ఆందోళన చెందారు. కాగా.. రైలులో ఉన్న ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాలేదని, అందరూ సురక్షతంగా ఉన్నారని రైల్వే సిబ్బంది తెలిపారు. ప్రమాదానికి గురైన బోగీని రైల్వే అధికారులు రాజమండ్రి రైల్వే స్టేషన్లో పరిశీలించారు.

## మైనర్‌పై జర్నలిస్ట్, సబ్ ఇన్‌స్పెక్టర్ దారుణం..

ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో మరో దారుణ ఘటన వెలుగుచూసింది. 14 ఏళ్ల బాలికను కిడ్నాప్ చేసి, కదులుతున్న ఎస్‌యూవీలో యూట్యూబర్, జర్నలిస్ట్ శివభరణ్, ఒక ఎస్ఐ అత్యాచారం చేసిన ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఘటనపై సోషల్ మీడియాలో తీవ్ర నిరసనలు వెల్లువెత్తిన క్రమంగా.. నిందితుడికి సహకరించిన భీమ్ సేన్ అవుట్ పోస్ట్ ఇన్ చార్జ్ ఎస్ఐ అంకిత్ మౌర్యను ఉన్నత అధికారులు సస్పెండ్ చేశారు. ప్రస్తుతం అతను పరారీలో ఉండగా.. పోలీసు బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. నిందితుడు శివభరణ్ యాదవ్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై సరైన సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయని కారణంగా సచేండి పోలీస్ స్టేషన్ ఇన్చార్జ్ విక్రమ్ సింగ్ ను కూడా విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు పోలీస్ కమిషనర్ రఘుబీర్ లాల్ తెలిపారు.

నిర్మానుష్య ప్రదేశంలో రెండుగంటలపాటు లైంగికదాడి

బాధితురాలి సోదరుడు తెలిపిన వివరాల ప్రకారం.. 14 ఏళ్ల తన సోదరి 7వ తరగతి చదివి మానేసింది. సచేండి రైల్వే స్టేషన్ సమయంలో మంగళవారం రాత్రి 9-10 గంటల సమయంలో ఇంటి నుంచి బయటికి రాగా.. ఎస్ యూవీలో వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఆమెను కిడ్నాప్ చేశారు. బాలిక సోదరుడు చూసిన ఇద్దరిలో ఒకరు పోలీస్ యూనిఫాంతో కనిపించారు. బాలికను రైల్వే ట్రాక్ సమీపంలోని నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి.. దాదాపు రెండుగంటల పాటు వాహనంలోనే లైంగిక దాడికి పాల్పడ్డారు. అర్ధరాత్రి అపస్మారక స్థితిలో బాలికను ఇంటిముందు వదిలి వెళ్లారు. వెంటనే 112కు డయల్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చిన తక్షణ చర్యలు తీసుకోలేదని బాలిక సోదరుడు వెల్లడించాడు. నిందితుల్లో ఒకరు పోలీస్ అని చెప్పడంతోనే పోలీసులు వెంటనే స్పందించలేదని వాపోయాడు. ఈ ఘటనపై మరుసటి రోజు సీనియర్ అధికారులను సంప్రదించడంతో.. కిడ్నాప్, గ్యాంగ్ రేప్, పోక్సోకు సంబంధించిన సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారని తెలిపాడు. బాధిత బాలికకు వైద్య పరీక్షలు చేశామని, రిపోర్ట్ ఆధారంగా నిందితులపై చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ దినేష్ త్రిపాఠి తెలిపారు. ప్రస్తుతం జర్నలిస్ట్ శివభరణ్ ను విచారణ చేస్తున్నామని, ఈ నేరంతో సంబంధం ఉన్న పోలీస్ ను అరెస్ట్ చేసేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని త్రిపాఠి పేర్కొన్నారు.

## 2027 జనాభా లెక్కలు..ఇళ్ల జాబితా సేకరణకు షెడ్యూల్ విడుదల

దేశ వ్యాప్తంగా జనాభా లెక్కలు నిర్వహించేందుకు గత పార్లమెంట్‌లో కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన 2027 జనాభా లెక్కలకు సంబంధించి కీలక ముందడుగు వేసింది. ఇందులో భాగంగా ఇళ్ల జాబితా సేకరణ ప్రక్రియను 2026 ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30 తేదీల మధ్య చేపట్టనున్నట్లు కేంద్ర హోం శాఖ ప్రకటించింది. దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఈ ఆరు నెలల కాలపరిమితిలో తమకు అనుకూలమైన ఏదైనా 30 రోజుల పాటు ఈ గణనను నిర్వహించుకోవచ్చని నోటిఫికేషన్‌లో పేర్కొంది. స్వయంగా వివరాలు నమోదు చేసుకునే అవకాశం ఈసారి జనాభా లెక్కల్లో ప్రజలకు 'సెల్ఫ్ ఎన్యూమరేషన్ణ, స్వయంగా వివరాలు నమోదు చేసుకునే వెసులుబాటును కల్పించారు. అధికారులు ఇంటింటికి వచ్చి వివరాలు సేకరించే 30 రోజుల ప్రక్రియ ప్రారంభమవడానికి సరిగ్గా 15 రోజుల ముందే ఈ ఆప్షన్ అందుబాటులోకి వస్తుంది. ప్రజలు ఆన్‌లైన్ ద్వారా తమ కుటుంబ వివరాలను ముందే నమోదు చేసుకునేలా ఈ మార్పులు చేసినట్లు కేంద్రం వెల్లడించింది.

## హైకమాండ్ వద్దకు 'పాలకుర్తి' పంచాయితీ మీనాక్ష నటరాజన్‌తో అసమ్మతి నేతల భేటీ

మొదటి పేజీ తరువాయి

ఈ భేటీలో తొర్రూరు మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డి, పీఏసీ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, సీనియర్ నేత కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఆమె అత్త ఝాన్సీ రెడ్డిల పనితీరుపై అసమ్మతి నేతలు మీనాక్ష నటరాజన్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డిలు మేజర్ గ్రామ పంచాయతీలను గెలిపించుకోవడంలో విఫలమయ్యారని వారు పేర్కొన్నారు. కాగా, తాము మాత్రం తమ సొంత బలంతో పది మేజర్ గ్రామ పంచాయతీలను కైవసం చేసుకున్నామని, పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నా తమకు పార్టీలో సరైన గుర్తింపు దక్కడం లేదని అసమ్మతి నేతలు మీనాక్ష నటరాజన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో ఆమె ఎటువంటి నిర్ణయం తీసుకుంటారనేదానిపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

## నకిలీ ఉద్యోగాల కుంభకోణం: ఆరు రాష్ట్రాల్లో ఈడీ ముమ్మర దాడులు..15 చోట్ల సోదాలు

నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మోసాలకు పాల్పడుతున్న ముఠా గుట్టురట్టు చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. మనీ లాండరింగ్ విచారణలో భాగంగా గురువారం ఉదయం దేశవ్యాప్తంగా ఆరు రాష్ట్రాల్లోని 15 ప్రాంతాల్లో ఈడీ అధికారులు ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో బీహార్‌లో మూడు, పశ్చిమ బెంగాల్‌లో రెండు, కేరళలో నాలుగు, తమిళనాడులో ఒకటి, గుజరాత్‌లో ఒకటి, ఉత్తర ప్రదేశ్‌లో నాలుగు చోట్ల తనిఖీలు కొనసాగుతున్నాయి.

నకిలీ ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో అమాయకుల నుంచి భారీగా డబ్బు వసూలు చేసి, ఆ మొత్తాన్ని అక్రమ మార్గాల్లో మళ్లించిన (మనీ లాండరింగ్) ఆరోపణలపై ఈడీ ఈ చర్యలు చేపట్టింది. ఈ కుంభకోణం వెనుక ఉన్న వ్యవస్థీకృత నేర ముఠా నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు అధికారులు కీలక పత్రాలు, డిజిటల్ సాక్ష్యలను సేకరిస్తున్నారు. నిరుద్యోగుల ఆశలను ఆసరాగా చేసుకుని కోట్లు గడించిన సూత్రధారుల ఆర్థిక లావాదేవీలపై ఈడీ ప్రత్యేక దృష్టి సారించింది.

## జీఎస్టీ మ్యాజిక్: కన్స్యూమర్ కంపెనీలకు ఇక లాభాలే లాభాలు!

ఇటీవల కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ స్లాబుల్లో మార్పులు చేసి సామాన్యులకు బిగ్ రిలీఫ్ ఇచ్చిన విషయం తెలిసిందే. జీఎస్టీ తగ్గింపు కారణంగా వినియోగదారుల ధరలు తగ్గడం, ద్రవ్యోల్బణం అదుపులో ఉండటంతో ముడిసరుకు ఖర్చులు తగ్గడం వంటి అంశాలు కన్స్యూమర్ స్టేపుల్ (నిత్యవసర వస్తువుల) కంపెనీలకు కలిసొస్తున్నాయి. 2026 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో (జనవరి-మార్చి) ఈ కంపెనీల లాభాల మార్జిన్లు గణనీయంగా మెరుగుపడే అవకాశముందని సిస్టమాటిక్స్ రీసెర్ణ నివేదిక వెల్లడించింది. ఖర్చులు తగ్గుముఖం పట్టడంతో కంపెనీలు ధరలను తగ్గించాయని, ఫలితంగా వస్తువుల డిమాండ్ పెరిగి అమ్మకాల పరిమాణం పుంజుకుంటుందని నివేదిక అంచనా వేసింది.

అలాగే, కంపెనీలు తమ పంపిణీ నెట్‌వర్క్‌లను విస్తరించడం కూడా ఈ వృద్ధికి దోహదపడుతుందని సిస్టమాటిక్స్ రీసెర్చ్ పేర్కొంది. మూడో త్రైమాసికంలో బిస్కెట్లు, సబ్బులు, హెయిర్ ఆయిల్స్, నూడుల్స్, కాఫీ, చాక్లెట్లు వంటి ఉత్పత్తుల విక్రయాలు ఆశాజనకంగా ఉన్నాయి. చలికాలం కారణంగా స్కిన్ కేర్ ఉత్పత్తులు, డ్రై ఫ్రూట్స్, తేనెకు డిమాండ్ పెరిగింది. పెళ్లిళ్ల సీజన్ కావడంతో పెయింట్స్ విభాగం కూడా కోలుకుంది. అయితే టీ, వంట నూనెలు, పాల ఉత్పత్తుల విక్రయాలు మాత్రం కాస్త మందగించాయి. మొత్తంగా రెండో త్రైమాసికంలో డీలర్ల వద్ద నిల్వలు తగ్గడం వంటి అవాంతరాలు ఎదురైనప్పటికీ, ప్రస్తుతం పరిస్థితులు చక్కబడుతున్నాయని, నాలుగో త్రైమాసికానికి కంపెనీలు లాభాల బాటలో పయనిస్తాయని సిస్టమాటిక్స్ రీసెర్చ్ తన నివేదిక స్పష్టం చేసింది.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి కార్యకర్తలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు



రాష్ట్రంలో రాబోయే మరో 8 ఏళ్లు మనమే అధికారంలో ఉండబోతున్నామని అందువల్ల స్థానిక సంస్థలలో మన పట్టు ఉంటేనే గల్లీలను అభివృద్ధి చేయగలమన్నారు. గురువారం గాంధీ భవన్‌లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన పీసీసీ, పీఏసీ విస్తృత స్థాయి సమావేశంలో సీఎం పాల్గొన్నారు. పురపాలక ఎన్నికలు, పీబీ జీరామ్ జీ పథకం, తాజా రాజకీయాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం బీఆర్ఎస్, బీజేపీ సభలలో చర్చకు రావడం లేదు. ప్రజా సమస్యల కోసం ఈ రెండేళ్లలో బీఆర్ఎస్ నుంచి ఒక్క ఎమ్మెల్యే కూడా నా వద్దకు వచ్చి నిధులు అడగలేదు. వాళ్లకు రాజకీయ పదవులు కావాలే తప్ప ప్రజా సమస్యలపై పట్టింపు లేదని విమర్శించారు.

అప్పటి వరకు మోడీని వదిలేది లేదు:

ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఉపాధి హామీతో ఎన్నో విప్లవాత్మక మార్పులొచ్చాయని కానీ అధికారం ఉందని మోడీ సర్కార్ ఇష్టారీతిన వ్యవహరిస్తోందన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని తమకు అనుకూలంగా మార్చుదామని బీజేపీ ప్రణాళికలు చేసింది. కానీ ఆశించినన్ని స్థానాలు రాకపోవడంతో రాజ్యాంగాన్ని మార్చలేకపోయారు. దీంతో వేరే రూపంలో ప్రజల హక్కులను కాలరాసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందన్నారు. ఈ దేశంలో ఇళ్లు, ఆస్తి లేని వారికి ఓటు హక్కు ఒక్కటే ఆయుధం అని ఈ హక్కును తొలగాలనే ఎస్ఐఆర్ తీసుకువచ్చారన్నారు. ఓటు హక్కు తీసేస్తే ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ప్రభుత్వ సంక్షమ పథకాలు ఆగిపోతాయన్నారు. చివరకు ఈ దేశంలో ఉండాలా లేదా అనే నిర్ణయం బీజేపీ చేతిలోకి వెళ్తుందన్నారు. ఈ దేశంలో వెట్టిచాకిరిని తిరిగి తీసుకువచ్చేందుకు బీజేపీ ఎస్ఐఆర్ ద్వారా ప్రయత్నిస్తోందన్నారు. అదానీ, అంబానీలకు తక్కువ ధరకు కూలీలు దొరకడం లేదని ఉపాధి పథకాన్ని మారుస్తున్నారు. ఇది కార్పొరేట్ కంపెనీల కుట్ర అని దీన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. వ్యవసాయాన్ని నీరుగార్చడం కోసం గతంలో నల్లచట్టాలు తీసుకు వస్తే నల్లచట్టాలు ఉపసంహరించుకునేలా చేయడమే కాకుండా జాతికి మోడీ క్షమాపణలు చెప్పేలా కాంగ్రెస్ చేసిందన్నారు. ఇప్పుడు మళ్లీ ఉపాధి హామీ పథకం విషయంలో జాతికి క్షమాపణ చెప్పే వరకు మోడీని వదిలేదే లేదన్నారు. తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటి సారి అమలైన జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తిరిగి తీసుకు వచ్చే వరకు మోడీని వదిలేది లేదన్నారు.

జనవరి 20 నుంచి గ్రామ సభల్లో తీర్మానాలు చేయాలి:

పీబీ జీరామ్ జీ చట్టం విషయంలో ఏఐసీసీ నుంచి సంపూర్ణ కార్యాచరణతో ముందుకు వెళ్తామని సీఎం చెప్పారు. ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేసిందని ఇక రాష్ట్రంలోని 12,702 గ్రామాల్లో జనవరి 20 నుంచి 30వ తేదీ లోపు గ్రామసభలు నిర్వహించి ఈ చట్టాన్ని తిరస్కరించాలని సీఎం పిలుపునిచ్చారు. ఈ తీర్మానం చేయడం గ్రామ పంచాయతీల్లోని సర్పంచ్‌ల బాధ్యత మాత్రమే కాదని ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అన్నారు. అందువల్ల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్‌లు మినహా మిగతా 15 పార్లమెట్ సెగ్మెంట్లకు మంత్రులను ఇన్ చార్జులుగా పార్టీ పరంగా నియమించాలని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ వ్యవహారాల ఇన్ చార్జీ మీనాక్ష నటరాజన్‌ను కోరారు. అలాగే జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఒక్కొక్కరు ఒక మండలం బాధ్యతలు తీసుకోవాలని ముఖ్యమంత్రిగా తాను కూడా ఒక మండలం బాధ్యతను తీసుకుంటానన్నారు.

## బీసీ రిజర్వేషన్లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

**- జై స్వరాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు మురళీ కృష్ణ**



ఇది కద నిజం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీ కులాల లెక్కలు తీయాలని, అనంతరం వారి జనాభా నిష్పత్తి ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని జై స్వరాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు మురళీ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆంధ్రప్రదేశ్ స్టేట్ బీసీ వెల్ఫేర్ మెంబర్ సెక్రటరీ తనుజ రాణిని కలసి జై స్వరాజ్ పార్టీ తరఫున వినతి పత్రం ఇవ్వడం జరిగిందని మురళి కృష్ణ అన్నారు. అలాగే మ్యానిఫెస్టోలో పెట్టిన బీసీ 50 సంవత్సరాలు నిండిన చేతి వృత్తుల వాళ్ళకి పెన్షన్ త్వరగా అమలు చేయాలని, బీసీల భద్రత కోసం జాతీయస్థాయిలో బీసీ భద్రత చట్టం సాధ్యమైనంత త్వరగా తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు.

## కామాటిపుర అమిత్ అక్రమ సాన్నిహిత్యం హత్య కేసు పరిష్కారం



ఇది కద నిజం, హైదరాబాద్:జనవరి 3, 2026న కామాటిపుర పోలీస్ స్టేషన్ పరిధిలోని పోచమ్మ ఆలయం మహారాజ్ గంజ్ సమీపంలో అమిత్ సింగ్ మృతదేహంపై ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు పదునైన కత్తితో హత్య చేసిన హుస్సేని ఆలం నివాసం అమిత్ సింగ్ వయస్సు సుమారు 40 సంవత్సరాలు. సమాచారం మేరకు కామాటిపుర పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించి బిఎన్ఎస్ సెక్షన్ కింద హత్యాయత్నం కేసు నమోదు చేశారు. జనవరి 3 రాత్రి ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అమిత్ సింగ్ మరణించాడు.అమిత్ సింగ్ మరణం తర్వాత కామాటిపుర పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. కామాటిపుర ఇన్స్పెక్టర్ మరియు అతని బృందం దర్యాప్తు ప్రారంభించి నిందితులను శోధించి ఆధారాలు మరియు సీసీటీవీ ఫుటేజ్‌లను సేకరించారు.ఒక రోజు కామాటిపుర ఇన్స్పెక్టర్‌కు నిందితుడు ఎక్కడో బస చేస్తున్నట్లు తెలియని కాల్ వచ్చింది. కామాటిపుర ఇన్స్పెక్టర్ మరియు అతని బృందం నిందితుడి బస స్థలానికి చేరుకుని నిందితులందరినీ అరెస్టు చేసి స్వాధీనం చేసుకున్నారు. విచారణ తర్వాత నిందితులు అమిత్ హత్య ముందస్తు ప్రణాళికతో చేసిన హత్య అని ఒప్పుకున్నారు.అమిత్ సింగ్ ఏ1 నిందితుడు రవి భార్య పూజ అనే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు.గత 3 సంవత్సరాల క్రితం పూజ మరియు అమిత్ సింగ్ సంబంధం....ఒక రోజు రవి తన బెడ్ రూమ్ లో అమిత్ సింగ్ తో తన భార్య పూజను పట్టుకుని ప్రేమికులకు హెచ్చరించాడు.కానీ అమిత్, పూజ పట్టించుకోకుండా వేర్వేరు ప్రదేశాల్లో కలుస్తూనే ఉన్నారు.రవి తన భార్య పూజకు కౌన్సెలింగ్ ఇచ్చి అమిత్ హత్యకు తన స్నేహితులతో ప్లాన్ చేశాడు.ఒక రోజు పూజ హత్యకు ప్లాన్ చేసిన తర్వాత తన ప్రేమికుడికి ఫోన్ చేసి కామాటిపుర పోలీస్ స్టేషన్ పరిధిలోని మహారాజ్ గంజ్ ప్రాంతంలోని పోచమ్మ ఆలయం దగ్గర కలుసుకున్నాడు. అకస్మాత్తుగా రవి, అతని స్నేహితులు పదునైన కత్తితో పోచమ్మ ఆలయానికి వచ్చి అమిత్ సింగ్‌ను కొట్టడం ప్రారంభించారు.అమిత్ సింగ్ అక్కడికక్కడే పడిపోయాడు. పూజతో సహా నిందితులు అక్కడి నుండి పారిపోయారు. కామాటిపుర పోలీసులు మరియు అతని బృందం అమిత్ సింగ్ హత్యలో పాల్గొన్న పూజతో సహా 7 మంది నిందితులను అరెస్టు చేసి పదునైన కత్తిని స్వాధీనం చేసుకుని జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపారు.ఏ1) మతకటి రవి (35) ఏ2) మతకటి పూజ (28) ఇద్దరూ మహారాజ్ గంజ్ ప్రాంతంలో నివాసం మరియు ఏ1 నిందితుడి స్నేహితులు అయిన 5 మంది నిందితులు.

## పేద ప్రజల పక్షన పోరాటమే సిపిఐ లక్ష్యం

**- మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి**



ఇది కద నిజం,రాజేంద్రనగర్: భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని రాజేంద్రనగర్ మండల పరిధిలోని వివిధ కాలనీల్లో 'ఇంటింటికి సిపిఐ' కార్యక్రమాన్ని గురువారం ఉత్సాహంగా నిర్వహించారు. లక్ష్మగూడ, ఉడంగడ్డ మరియు మైలర్ దేవ్ పల్లి ప్రాంతాల్లో పార్టీ నాయకులు పర్యటించి ప్రజలతో మమేకమయ్యారు. ఈ కార్యక్రమం మైలర్ దేవ్ పల్లి శాఖ కార్యదర్శి జే. సదానంద గౌడ్, లక్ష్మగూడ సహాయ కార్యదర్శి మధుల అధ్యక్షతన కొనసాగింది.

ఈ సందర్భంగా సిపిఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ. పార్టీ వంద ఏళ్ల ప్రస్థానంలో ఎల్లప్పుడూ పేద ప్రజల పక్షన నిలబడి పోరాటాలు చేసిందని గుర్తుచేశారు. శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సాధకబాధకాలను తెలుసుకోవడం, పార్టీ సిద్ధాంతాలను వివరించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు జే. ఆనంద్ గౌడ్, మండల సహాయ కార్యదర్శి విజయానంద్ గౌడ్, శాఖ కార్యదర్శులు జే. సదానంద గౌడ్, మధు, రమేష్ మరియు మండల కార్యాలయ కార్యదర్శి జి. సత్యంతో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారు

**- జిల్లా కలెక్టర్ హనుమంత రావు**



ఇది కద నిజం: గురువారం అడ్డగూడూరు మండలం కోటమర్తి గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లో 10 వ తరగతి విద్యార్థులకి వార్షిక పరీక్షల కోసం ప్రత్యేకంగా సిద్ధం చేసిన మెటీరియల్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్. పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలు అనగానే మొదటగా భయపడతారని అలాంటి భయాలు ఏమి పెట్టుకోకుండా,ఈ మెటీరియల్ చదివితే పాస్ అవుతారని తెలిపారు.ప్రతి ఒక్కరి జీవితంలో పదవ తరగతి అనేది చాలా ముఖ్యమైన మలుపు అని,ఇక్కడ పాస్ అయితే పై ఉన్నత చదువులకు వెళ్ళడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు చదువు తో పాటు జీవితంలో ఎలా స్థిరపడాలో నేర్పిస్తుందని అన్నారు.పదవ తరగతి విద్యార్థులు అందరూ కూడా ఫోన్ లకి, సోషల్ మీడియా కి టీవీ లకి బానిస కాకుండా పుస్తకాలపై శ్రద్ధ పెట్టాలన్నారు .వార్షిక పరీక్షల వరకు రోజు ఉదయం 4 గంటల లేచి చదవడం అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు హిత బోధ చేశారు.జిల్లాలోని మారుమూల ప్రాంతమైన ఈ గ్రామంలో ఇంత మంచి కార్యక్రమం చేపట్టిన నేస్తం ఫౌండేషన్ వారికి కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జనసేనలో చేరిన వైసీపీ నేత సర్వా శ్రీహరి



ఇది కద నిజం, కుక్కునూరు: స్థానిక సంస్థల ఎన్నికలకు సమయం దగ్గర పడుతోన్న వేళ ఏలూరు జిల్లా కుక్కునూరు మండలంలో రాజకీయాలు కీలక మలుపులు తిరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు సర్వా శ్రీహరి, ఆయన భార్య కార్పొరేషన్ డైరెక్టర్ సర్వా శ్రీదేవి జనసేన పార్టీలో చేరారు. గురువారం కొయ్యలగూడెంలో జరిగిన ఓ కార్యక్రమంలో వీరిరువురూ జనసేన తీర్థం పుచ్చుకున్నారు. సర్వా శ్రీహరి దంపతులకు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు, ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కారటం సాయి, జిల్లా కార్యదర్శి గడ్డమణుగలు జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కుక్కునూరు మండల అధ్యక్షుడు ముళిశెట్టి యుగంధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన ఉపాధక్షులు మంత్రి గోపాల కృష్ణ, సీనియర్ నాయకులు చల్లా కోటి, వెంకన్న బాబు, వేలేరు గ్రామ కన్వీనర్ మద్దుల రాఘవ, గాడిద వెంకటేశ్వర్లు, గంధం నాగరాజు, సాయి, శివ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలోకి కాంగ్రెస్, వైసీపీ సీనియర్ నాయకులు



ఇది కద నిజం, కుక్కునూరు: మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కోలుకోలేని ఎదురుదెబ్బ తగిలింది. సంస్థాగతంగా మరింతగా బలపడాలని ప్రయత్నాలు సాగిస్తోన్న ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు ఉటుకూరి రాజారావు, గడ్డికొప్పుల సీతయ్య బుట్టాయగూడెం మండలం బుసరాజుపల్లిలోని నియోజవర్గ క్యాంప్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారిని పోలవరం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇదే సందర్భంలో వీరితో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు రావు శ్రీనివాసరావు సైతం సైకిల్ ఎక్కేశారు. కుక్కునూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముళిశెట్టి నాగేశ్వరరావు (నాగు) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కుక్కునూరు ఉపసర్పంచ్ పిచ్చుక రాజు, టీడీపీ సీనియర్ నాయకులు సుంచు సత్యనారాయణ, గోలమూడి శ్రీను, కిలారి ఏసుబాబు గార్లు తదితరులు పాల్గొన్నారు.

## ముసాయిదా ఓటర్ల జాబితా అభ్యంతరాల పరిశీలన త్వరగా పూర్తి చేయాలి

**- అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**




ఇది కద నిజం: మునిసిపల్ ఎన్నికల సందర్భంగా ముసాయిదా ఓటర్ల జాబితాలో అభ్యంతరములు పరిశీలించి, త్వరతగతిన పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మరియు రెవిన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. గురువారం పోచంపల్లి పురపాలక సంఘమును అదనపు కలెక్టర్ సందర్శించారు. ముసాయిదా ఓటర్ల జాబితా పై వచ్చిన అభ్యంతరములు పరిశీలించి, త్వరతగతిన విచారణ జరిపి వార్డు వారీగా తేది. 12.01.2026 రోజున తుది జాబితాను ప్రభుత్వ కార్యాలయములలో ప్రచురించవలసిందిగా, అదేవిదముగా ఈ నెల 13.01.2026 రోజున పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రదర్శించి, తేది.16.01.2026 రోజున పోలింగ్ కేంద్రముల వారీగా తుది ఓటర్ల జాబితాను ప్రచురించవలసినదిగా మునిసిపల్ కమీషనర్ కి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. తదుపరి ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ స్వీకరణ కేంద్రమైన స్థానిక వినోభా బావే మందిరమును పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమములో తహసిల్దారు శ్రీనివాస్ రెడ్డి , వార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**- అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ పంకజ్ కుమార్**



ఇది కద నిజం, కుక్కునూరు: మరికొద్ది రోజుల్లో రాబోయే పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో విద్యార్థులు వందకు వంద శాతం రిజల్ట్‌ను సాధించాలని అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ పంకజ్ కుమార్ సూచించారు. కుక్కునూరు మండలం వేలేరు గ్రామంలో నిర్మిస్తోన్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ (కేజీబీవీ)ని ఆయన సందర్శించారు. ఇందులో భాగంగా నూతనంగా నిర్మితమవుతున్న ఇంటర్మీడియట్ కాలేజ్ బిల్డింగ్, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీలను పంకజ్ కుమార్ పరిశీలించారు. అనంతరం కేజీబీవీ ప్రాంగణంలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో పాల్గొని భోగి మంటలను వెలిగించి, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు రాఘవమ్మ, అకౌంటెంట్ రమాదేవి, బిందు, రత్నకుమారి, విజయలక్ష్మి భూలక్ష్మి, పార్వతి, వరలక్ష్మి బేబీ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రజల గుండెల్లో నిలపాలి

## - ఏలూరు జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వర్రావు



ఇది కద నిజం, కుక్కునూరు: ప్రజల గుండెల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని నిలిపే దిశగా ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త పని చేయాలని ఆ పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వర్రావు పిలుపునిచ్చారు. గురువారం కుక్కునూరు మండల కేంద్రంలో అధ్యక్షుడు తాండ్ర రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన వైసీపీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అబద్ధాల హామీలతో గద్దెనెక్కి, ఇప్పుడు ప్రజా సంక్షమాన్ని గాలికి వదిలేసిందని ఆయన విమర్శించారు. రెండేళ్ల లోపే కూటమి పరిపాలన తేలిపోయిందని, ఈ ప్రభుత్వంలో ప్రజలు అసంతృప్తి చెందారని పేర్కొన్నారు. అలాగే, సంక్షమ పథకాలను అమలు చేయడంలో చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని దూలం విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాథం మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వంలో కార్యకర్తలను జగన్‌మోహన్ రెడ్డి పెద్దగా పట్టించుకోలేకపోయారని, దాని ఫలితమే 2024 ఎన్నికలు అని చెప్పారు. ఇప్పుడు ప్రతి కార్యకర్త బాగు కోసం జగన్ ప్రత్యేక దృష్టి సారించారని, ఇందుకోసమే ఐడీ కార్డులు, ఇన్సూరెన్స్ వంటివి తీసుకు వచ్చారని తెలిపారు. ఇందుకోసం ప్రతి నాయకుడు పార్టీని బూత్ నుంచీ బలపర్చే చర్యలు చేపట్టాలని సూచించారు. ఆ తర్వాత ఏలూరు జిల్లా ఇంచార్జి మాట్లాడుతూ.. ఈరోజు మాట్లాడుకుంటున్న ఈ పార్టీ సంస్థాగత నిర్మాణం అనేది కాగితాలపై ఉన్న మార్గదర్శకం కాదని, ఇవి ప్రజల్లోకి మన పార్టీని మరింత లోతుగా తీసుకెళ్లే ఆయుధాలని అన్నారు. ఏలూరు పార్లమెంట్ ఇంచార్జి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో ఇబ్బందులు పడే ప్రతి కార్యకర్త డిజిటల్ బుక్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని, అధికారం వచ్చిన తర్వాత ప్రతి దానికి బదులు తీర్చుకుందాం అని అన్నారు. అనంతరం పోలవరం నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు మాట్లాడుతూ.. పోలవరం నియోజకవర్గం శాంతియుతంగా ఉండేదని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం దాన్ని తుంగలో తొక్కి దాడుల సంస్కృతిని తీసుకు వచ్చిందని విమర్శించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులంతా కుక్కునూరు మండల కన్వీనర్ తాండ్ర రాజేష్ పనితీరుపై ప్రశంసల వర్షం కురిపించారు. ఇక, ఈ కార్యక్రమంలో పోలవరం సోషల్ మీడియా ఇంచార్జి మల్లెల చంటి నాయుడు, సర్పంచ్ రావు మీనా, రావు వినోద్, చేకూరి నవీన్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

### వైసీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు

కుక్కునూరు మండల కేంద్రంలో జరిగిన వైసీపీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఫ్యాన్ పార్టీలో చేరారు. చీరవల్లి, మాధవరం గ్రామాలకు చెందిన వరకా రవికుమార్, యర్నశీ ప్రవీణ్, సారంగీ రాంబాబు, సున్నాం సురేష్, సున్నాం ప్రవీణ్, సరియం శివలను జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరావు, పోలవరం మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్చార్జ్ తెల్లం బాలరాజు వైసీపీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

# జగ్గంపేట సర్కిల్ లో మహిళా, బాలికల భద్రత కోసం ప్రత్యేక సమావేశం



కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్ ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు

ఈరోజు జగ్గంపేట సర్కిల్ పరిధి లోని

మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించిన జగ్గంపేట సీఐ వైఆర్కే

1. గ్రామాల్లో ప్రతి మహిళ మరియు బాలికలు విద్యార్థినీ లు ఖచ్చితంగా శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకునే లాగా అవగాహన కల్పించాలని

2. మహిళా శిశు సంక్షమ రక్షణ మరియు భద్రత విషయంలో అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి గృహ హింస, ఈవ్ టీచింగ్ మరియు బాల్య వివాహములు లాంటివి లేకుండా చూడాలని, యువతులు లవ్ ట్రాప్ లో పడకుండా అవేర్నెస్ క్రియేట్ చేయాలని అటువంటివి ఏమైనా ఉంటే వెంటనే సమాచారం అందించాలని

3. గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరికి సైబర్ నేరగాళ్లు చేసే సైబర్ మోసాల గురించి అవగాహన కల్పించి మోసపోకుండా చూడాలని

4. జగ్గంపేట సర్కిల్ పరిధిలోని గ్రామం

లలో డ్రగ్స్ వద్దు బ్రో ప్రోగ్రాం బాగా నిర్వహించి ప్రతి ఒక్కరికి గంజాయి లాంటి మత్తు పదార్థాలు మత్తు పానీయాల జోలికి యువత వెళ్ళకుండా చూడాలని అటువంటి వాటి ఉనికి ఉంటే వెంటనే తెలియజేయాలని

5. అపరిచిత వ్యక్తులు, కొత్త వ్యక్తులు గ్రామాల్లో వచ్చి నివసిస్తుంటే వారి వివరాలు పోలీస్ వారికి తెలియజేయాలని

7. గ్రామాల్లో ఎవరైనా అటవీ జంతువుల వేటకు విద్యుత్ వైర్లు వేయడం మరియు నాటుబాంబులు, నాటు తుపాకీ లు లాంటివి వాడే వారి సమాచారం సేకరించాలని

8. గ్రామాల్లో శాంతిభద్రత కేసులకు సంబంధించిన ఎటువంటి సభలు సమావేశాలు ,జాతరలు ఉన్న ముందస్తుగా సమాచాచారం తెలియజేయాలని

9. గ్రామంలలో మహిళా శిశు లకిక్షణ మరియు భద్రత గురించి విశేషంగా కృషి చేయాలని

9. సమయం దొరికినప్పుడల్లా మీ మీ గ్రామంలో ఉన్న విద్యాసంస్థలకు వెళ్లి అవేర్నెస్ కార్యక్రమాలు నిర్వహించాలని

కోరటం జరిగింది.

ఈ కార్యక్రమంలో గండేపల్లి శ్రీ యు వి శివ నాగబాబు, జగ్గంపేట ఎస్సై శ్రీ రఘునందన్ రావు మరియు కిర్లంపూడి ఎస్సై శ్రీ జి సతీష్ గారు పాల్గొన్నారు

# పొదుపు సంఘాలకు

## ఆన్‌లైన్‌లోనే రుణాలు : సీఎం చంద్రబాబు



గుంటూరు: ఆన్‌లైన్‌లోనే పొదుపు సంఘాలు రుణాలు తీసుకునే సదుపాయం కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గుంటూరు నగర శివారులో ఏర్పాటు చేసిన సరస్ మేళాలో సీఎం మాట్లాడారు."పొదుపు సంఘాలు రూ.26వేల కోట్ల నిధిని ఏర్పాటు చేశాయి. 1.13 కోట్ల మంది సభ్యులు ఉన్నారు. రూ.5,200 కోట్ల కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తున్నారు. పొదుపు సంఘాలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాం. నా మాట విన్న కుటుంబాలు ఇప్పుడు బాగుపడ్డాయి. ఎక్కువ తలసరి ఆదాయం పొందేది మన తెలుగువారి కుటుంబాలే. దేశంలోని బెస్ట్ ప్రాక్టీసెస్‌ను ఇక్కడికి తీసుకురావాలి. మహిళల శక్తి నాకు తెలుసు. మన రాష్ట్రంలోని మహిళలు.. ఉత్తర భారతదేశంలోని మహిళలకు శిక్షణ ఇచ్చారు. మహిళా సంఘాలను సమర్ధవంతంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం. మహిళలు ఫ్రీగా బస్సులో తిరిగే అవకాశం కూటమి ప్రభుత్వం కల్పించింది" అని సీఎం వివరించారు. అంతకు ముందు సరస్ మేళాలో పొదుపు సంఘాలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సీఎం వీక్షంచారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

# ఘనంగా సింగర్స్ క్రికెట్ లీగ్ సీజన్ 2




ఇది కద నిజం: పల్లవిన్ క్రికెట్ స్టేడియంలో జరిగిన సింగర్స్ క్రికెట్ లీగ్ సీజన్ 2 ఘనంగా జరిగింది. బుధవారం మొదలైన ఈ టోర్నీలో మొత్తం నాలుగు టీములు పాల్గొనగా, గురువారము సాయంత్రం ముగిసింది. సింగింగ్ రైజర్స్ మరియు సింగింగ్ చాలెంజర్స్ ఫైనల్ లో తడబడగా సింగర్ చాలెంజర్స్ విజేతగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లెజెండ్రీ మ్యూజిక్ డైరెక్టర్ కోటి, ఆర్పి పట్నాయకులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. కోటి గారు ఈ క్రికెట్ టూర్ ని ఉద్దేశించి మాట్లాడుతూ సింగర్స్ క్రికెట్ టోర్నమెంట్ జరగటం అనేది ఎంతో గొప్ప విషయం పాటలతో పాటు వాటలలో కూడా ఉల్లాసంగా ఆనందంగా గడపడం ఎంతో ముఖ్యం అని, మునుముందు ఇంకా పెద్ద ఎత్తున నిర్వహించాలని రాష్ట్ర సింగర్ సే కాకుండా అంతర్రాష్ట్ర సింగర్స్ కూడా ఈ టోర్నీలో ఆడాలని ఆ లెవల్లో తీసుకపోవాలని ఆయన పేర్కొన్నారు, ఆర్పి పట్నాయక్ గెలిచిన విజేతల్ని అభినందిస్తూ ఈ కార్యక్రమానికి రావడం ఎంతో సంతోషంగా ఉందని గెలిచిన విజేతల్ని అభినందిస్తూ ఇరువురు రన్నర్స్, విన్నెర్స్ కి టోపీని అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. ఫైనల్ విజేత అయిన టీం నుండి సింగర్ రేవంత్ కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ మరియు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్స్ లభించాయి. కార్యక్రమం నిర్వహించిన ప్రతాప్, ఈశ్వర్, మారుతి , ముత్యం టీం ని అభినందించారు, విజయ్ , సుందర ఆర్ట్స్ అకాడమీ శ్రీనివాస్, ఆర్థిక సహాయం చేస్తూ క్రీడాకారుల స్ఫూర్తిని పెంచారని తెలిపారు. ఆర్గనైజేషన్ ఏం టీమ్ టోర్నీలో పాల్గొన్న ప్రతి ఒక్క సింగర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణకు నీటి అన్యాయం చేసిన పార్టీ ఎవరు?

## కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ వివాదాస్పద వ్యాఖ్యలు

కరీంనగర్ లోని రేకుర్తి శుభం గార్డెన్స్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ నీళ్ల విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులు తెలంగాణ ప్రజలకు చేసిన మోసాలను ఎండగట్టారు....అందులోని హైలైట్స్...

నీళ్ల పేరుతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పొలిటికల్ డ్రామాలాడుతున్నాయి



- 6 గ్యారంటీలపై చర్చ జరగకుండా కాంగ్రెస్, అవినీతిపై విచారణ లేకుండా బీఆర్ఎస్ కలిసి నాటకాలాడుతున్నయ్
- కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసిన పాపాలు...తెలంగాణ ప్రజలకు శాపాలైనయ్
- అసెంబ్లీ సాక్షగా సీఎం రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలాడారు
- పాలమూరు రంగారెడ్డి విషయంలో బీఆర్ఎస్ తీరుపై ఉద్యమం చేసింది బీజేపీయే
- ఆనాడు కాంగ్రెస్ ఎన్నడైనా ఉద్యమాలు చేసిందా?
- కేసీఆర్ పై ఒత్తిడి తెచ్చి మెడలు వంచింది మేమే
- తెలంగాణకు అన్యాయం జరగొద్దని అనేక మీటింగ్ లు పెట్టింది కేంద్రమే
- తెలంగాణకు నీళ్ల అన్యాయం చేసిన మొట్టమొదటి దోషి కాంగ్రెస్సే
- ఉమ్మడి ఏపీలో క్రిష్ణా వాటాలో 811 టీఎంసీలుంటే...ఏనాడూ తెలంగాణకు 200 టీఎంసీలకు మించి నీటిని వాడుకోకుండా ఇక్కడి ప్రజలను మోసం చేసిన పార్టీ కాంగ్రెస్సే
- గోదావరిలో 1486 టీఎంసీల నీటి వాటా ఉంటే....తెలంగాణలో ఎన్నడూ 500 టీఎంసీలకు మించి వాడుకోలేదు

# రాయలసీమకు చంద్ర గ్రహణం పట్టింది : వైఎస్ జగన్



అమరావతి : వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుపై విరుచుకు పడ్డారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. తిరిగి తాము అధికారంలోకి రాకపోవడం సీమ ప్రజల దురదృష్టమని అన్నారు. రాయలసీమ లిఫ్ట్‌ను ఆపించామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షగా చెప్పారని తెలిపారు.

చంద్రబాబు రేవంత్‌తో చేసుకున్న లోపాయికారి ఒప్పందం కారణంగానే రాయలసీమకు మరోసారి అన్యాయం జరుగుతుందని, రాయలసీమకు చంద్రగ్రహణం పట్టిందని విమర్శించారు. చంద్రబాబు స్వార్ధ రాజకీయాల కోసం ప్రజల్ని తాకట్టు పెట్టారని ఆరోపించారు. రాయలసీమ లిఫ్ట్‌పై వాస్తవాలు ప్రజలకు తెలియవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

చంద్రబాబు రాయలసీమ లిఫ్ట్ అవసరం లేదని మాట్లాడడం సీమకు ద్రోహం చేసినట్టేనని దుయ్యబట్టారు . వైసీపీ హయాంలో శ్రీశైలం నీటిని 500 కిలోమీటర్లు తీసుకెళ్లి కుప్పంకు ఇచ్చామని వెల్లడించారు. సీమ ప్రాజెక్టులకు పూర్తిగగా నీళ్లు నింపుకోలేని పరిస్థితి ఉందని అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక కెనాళ్ల సామర్థ్యాన్ని పెంచి గండికోటలో నీళ్లు నిలువ చేశామని వివరించారు.

పులిచింతలలో 45 టీఎంసీలు, బ్రహ్మంసాగర్‌లో 17 టీఎంసీలు , సోమశిలలో 78, కండలేరలో 68 టీఎంసీల నీటిని నిల్వ చేశామని వెల్లడించారు. వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేసిన ఘనత తమదేనని అన్నారు. తెలంగాణ ప్రజలకు అన్యాయం చేయాలని తాము కోరుకోవడం లేదని స్పష్టం చేశారు.

# గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హై వే పురోగతి పై కలెక్టర్ సమీక్ష



హనుమకొండ : పరకాల రెవెన్యూ డివిజన్ పరిధిలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే పనుల పురోగతిపై హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేషనల్ హైవేస్, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో 163 జి గ్రీన్ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణం కోసం పూర్తయిన భూ సేకరణ, రైతులకు పరిహారం చెల్లింపు, రహదారి నిర్మాణంలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రవి, నేషనల్ హైవే వరంగల్ విభాగం ప్రాజెక్టు డైరెక్టర్ భరద్వాజ, పరకాల ఆర్డిఓ డాక్టర్ కన్నం నారాయణ, సూపరింటెండెంట్ జగత్ సింగ్, తహసిల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.